క్లుప్తంగా

నేడు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు



సామర్లకోట: బాబు ష్యూరిటీ... మోసం గ్యారంటీలో భాగంగా బుధవారం పెద్దాపురం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ కోఆర్డినేటర్, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న పూర్ణా కల్యాణ మండపంలో సమావేశం జరుగుతుందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి పార్టీ కోఆర్డినేటర్లు హాజరవుతారన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ ఈ సమావేశం ఉంటుందన్నారు. నియోజకవర్గ పరిధి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు కౌన్సిలర్లు హాజరై స్థానిక సమస్యలు వివరించాలన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో వైస్‌చైర్మన్లు నెక్కంటి సాయి, ఉబా జాన్ మోజెస్, పార్టీ రాష్ట్ర అయ్యారక సంఘ అధ్యక్షుడు ఆవాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గురుపూర్ణిమ ఉత్సవాలు ప్రారంభం



సామర్లకోటలో పూజలు అందుకున్న షిర్డీ సాయిబాబా

సామర్లకోట: స్థానిక స్టేషన్ సెంటర్‌లోని షిర్డీ సాయి మందిరంలో మంగళవారం గురుపూర్ణిమ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను ఆలయ కమిటీ నాయకులు దన్నాల అప్పారావు, జి.సత్యనారాయణ, బర్లంకి రామారావు, డి రాజబాబు, కొప్పన రాంబాబు, దుక్కా రాజబాబు ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు బాబాను దర్శించు కున్నారు. బుధవారం మధ్యాహ్నం బాలికలచే కోలాటం, పల్లకి సేవ, గురువారం ప్రత్యేక అభిషేకాలు, 11 గంటలకు రైల్వే కల్యాణ మండపంలో భారీ అన్నదానం నిర్వహిస్తున్నట్టు కమిటీ నాయకులు తెలిపారు.

ఐదు లీటర్ల సారాతో వ్యక్తి అరెస్టు



సారాతో వ్యక్తిని చూపుతున్న ఎక్సైజ్ అధికారులు

సామర్లకోట: స్థానిక కుమ్మరి వీధిలో సారా విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారంలో ఎక్సైజ్ అధికారులు మంగళవారం దాడులు చేశారు. ఈ మేరకు గుబ్బల వీర ఆదివిష్ణు నుంచి ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ సీఐ కె.రామ్మోహనరావు తెలిపారు. ఈ మేరకు నిందితుడిని ఎక్సైజ్ కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్టు తెలిపారు. ఈ దాడిలో ఎక్సైజ్ ఎస్సై ఎం వీవీబీ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు గానాలాపన

సామర్లకోట: గురుపూర్ణిమను పురస్కరించుకొని గురువారం సాయంత్రం స్థానిక బళ్ల మార్కెట్‌లోని శ్రీలక్ష్మీ శ్రీనివాస కల్యాణ మండపంలో గాన గంధర్వుల గానాలాపన ఉంటుందని నియోజకవర్గ సకల కళాసమాఖ్య అధ్యక్షుడు గిడుతూరి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, కళాప్రియులు అధిక సంఖ్యలో పాల్గొన్ని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

శాఖల సమన్వయంతో అభివృద్ధి

పెద్దాపురం: ప్రభుత్వ యంత్రాగంలోని అన్ని శాఖల సమన్వయంతో నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఆర్డీఓ కె.శ్రీరమణి అధ్యక్షత నియోజవర్గ స్థాయి అధికారులతో సమీక్షించారు. ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అధికార యంత్రాంగం సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

హుస్సేన్‌పురంలో మొక్కల నాట్లు



హుస్సేన్‌పురంలో మొక్కలు నాటిన గ్రామ నాయకులు

సామర్లకోట: ప్రతి గ్రామంలో మొక్కల నాటు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధి హుస్సేన్‌పురంలో మొక్కల నాట్లు ప్రారంభించారు. గ్రామ నాయకులు చల్లా బుజ్జి, మార్ని సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.



కాండ్రకోటలో మహానేత వైఎస్సార్‌కు కార్యకర్తల నివాళి



కట్టమూరులో..



సామర్లకోట జగనన్న కాలనీలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నేతలు

వైఎస్సార్ అడుగుజాడల్లో నడవాలి

- నేతలకు, ప్రజలకు దవులూరి పిలుపు
- పెద్దాపురంలో ఘనంగా మహానేతకు నివాళి

పెద్దాపురం: మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు మంగళవారం పెద్దాపురం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి నియోజకవర్గ పార్టీ కో–ఆర్డినేటర్ దవులూరి దొరబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు, మున్సిపల్ వైస్‌చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, వైస్ ఎంపీపీ మిరియాల రాజా, సయ్యద్ జానీ, గోపు మురళి తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ సమాజం గర్వించదగ్గ మహానేత వైఎస్సార్ అని, ఆయన రాజసం ఏ వ్యక్తికి రాదన్నారు. అటువంటి మహనీయుని అడుగుజాడలో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తదుపరి ఆయా వార్డుల పరిధిలోని వైఎస్ విగ్రహాలకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బండారు వీరబాబు, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు జ్యోతుల నాగు, కౌన్సిలర్లు విజ్జపు రాజశేఖర్, త్సలికి సత్యభాస్కర్, విడదాసరి రాజా, వాసంశెట్టి గంగ, నల్లల గోవిందు, పెంటా విజయ్‌కుమార్, గోలి రామారావు, సుందరెడ్డి రాజు, బొనాసు గురాజు, లక్కాకల కృష్ణ, టి.కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని కాండ్రకోటలో జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, జోశా నానాజీల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీటీసీ భద్రరావు, సర్పంచ్ శ్రీనివాస్, గంటా రామస్వామి, పల్లా గంగారావు, లక్కాకుల కృష్ణ, గవరసాని రాజశేఖర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

తాటిపర్తిలో పార్టీ మండల యూత్ అధ్యక్షుడు గోపు మురళి ఆధ్వర్యంలో రైతు నాయకుడు గోపు నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు. అలాగే కట్టమూరులో పార్టీ గ్రామ అధ్యక్షుడు నల్లల గోవిందు, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు జ్యోతుల నాగు ఆధ్వర్యంలో రంగనాథం శ్రీనివాసరావు, మేడిద వెంకట రామారావు, పెంటా విజయ్‌కుమార్, జీను రమణ తదితరులు నివాళులు అర్పించారు.

మర్లావలో వైస్ ఎంపీపీ మిరియాల రాజా ఆధ్వర్యంలో, వడ్లమూరులో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కంటే వీర్రాఘవరావు, దివిలిలో నరాలశెట్టి త్రినాథ్, చంద్రమాంపల్లిలో కురిమెళ్ల లోవరాజు, జి.రాగంపేటలో బండారు వీరబాబు, గోరింటలో బర్రే రామ గోవిందు, ఉలిమేశ్వరంలో ఆకుల వీరబాబు, ఆర్బీ కొత్తూరులో యండ్రు సత్తిబాబు, పల్లా శ్రీనివాస్ యాదవ్, రాయభూపాలపట్నంలో నల్లల నాగేంద్రబాబు, జె.తిమ్మాపురంలో కుండల ప్రసాద్, ఆనూరు సింగన త్రిమూర్తులు, స్వామిల ఆధ్వర్యంలో మహానేతకు ఘనంగా నివాళులు అర్పించి స్వీట్లు పంచారు.

సామర్లకోటలో..

సామర్లకోట: నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు స్థానిక పార్టీ క్యాంప్ కార్యాలయం నుంచి జి.మేడపాడు తరలివెళ్లి పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు మోరంపూడి శ్రీరంగనాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్ని మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పట్నాని దేవి, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, మాజీ మార్కెటింగ్ కమిటీ వైస్‌చైర్మన్ మోరంపూడి రమేష్, పుట్టా బుజ్జిబాబు పాల్గొన్నారు. అక్కడి నుంచి వేట్లపాలెం, స్థానిక ఫ్లైఓవర్ బ్రిడ్జి, పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. అనంతరం జగనన్న కాలనీలోని 60 అడుగుల కాంస్య విగ్రహానికి, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు దవులూరితో పాటు పార్టీ రాష్ట్ర అయ్యారక సంఘ అధ్యక్షుడు ఆవాల లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు ఉబా జాన్‌మోజెస్, నెక్కంటి సాయిప్రసాద్‌ల నాయకత్వంలో నివాళులు అర్పించారు. రాజీవ్ గృహకల్పలోని విగ్రహానికి కౌన్సిలర్ రెడ్డి లోవకుమారి, డాక్టర్ వైఎస్సార్ యువసేన జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. అనంతరం సిరి మానసిక దివ్యంగుల కేంద్రంలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. జగనన్న కాలనీ అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను దొరబాబు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్ర కార్మిక సంఘ మాజీ అధ్యక్షుడు దవులూరి సుబ్బారావు, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వినుకొండ విష్ణు చక్రం, పంచాయతీ రాజ్ విభాగం నియోజకవర్గ కార్యదర్శి నాగనబోయిన రాజబాబు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సేపెని రూప, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వారా సుధాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాగా సురేష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు పాలిక కుసుమ మండల పార్టీ అధ్యక్షుడు తలారి దొరబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ 2 గోకిన సునేత్రాదేవి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ గుణ్ణం రాజబ్బాయి, పట్టణ పార్టీ గౌరవ అధ్యక్షుడు మద్దాలి శ్రీను, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మన్యం చంద్రరావు, కౌన్సిలర్లు రెడ్నం సునీత, పెండ్యాల వెంకటలక్ష్మి, చిట్టుమాని రాఘవ, పిట్టా సత్యనారాయణ, జిట్ల మోహన్, నేతల హరిబాబు, స్వయంభారపు వీరభద్రరావు, సేపెని సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దాపురంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దవులూరి దొరబాబు



సామర్లకోట మండలం జి.మేడపాడులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న దవులూరి దొరబాబు, రంగా తదితరులు

అలాగే మండల పరిధిలోని మాధవపట్నంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మేడిశెట్టి వీరభద్రం ఆధ్వర్యంలో ఎంపీటీసీ సభ్యుడు గుత్తుల కృష్ణార్జునరావు, చీరట్ల లక్ష్మీదుర్గ, బొందిలిల కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ తోట సత్తిబాబు, పార్టీ అధ్యక్షుడు పరంధామశెట్టి, మేడిశెట్టి వెంకటరమణ తదితరులు మహానేతకు నివాళులు అర్పించారు. పి.వేమవరంలో పార్టీ నాయకుడు ముసిరెడ్డి వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో, చంద్రపాలెం గ్రామంలో పండపాక దొర బాబు, వేట్లపాలెంలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, పీబీ దేవంలో మలకల సూరిబాబు, ఉండూరులో గ్రామ సర్పంచ్ సత్యాడి ధనలక్ష్మి, నవరలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు తాటికొండ అచ్చిరాజు, వీకే రాయపురంలో జిల్లా కార్యదర్శి తలారి దొరబాబు, పవర గ్రామంలో నవర సర్పంచ్ దమ్మాల లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు నాగనబోయిన కామేశ్వరరావుల ఆధ్వర్యంలో మహానేతకు నివాళులు అర్పించారు.

ముఖద్వారంపై శ్రద్ధ చూపాలి

స్థానిక జగనన్న కాలనీ ముఖద్వారంపై శ్రద్ధ చూపాలని ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్యకు ఫోన్ లో సూచించారు. మహానేత జయంతి సందర్భంగా మంగళవారం కాలనీలో ఆయన పర్యటించారు. సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని కాలనీ ముఖద్వారానికి వేసిన రంగులు తొలగించకపోవడంపై ఈ సందర్భంగా స్థానికులు ఫిర్యాదు చేయడంతో దొరబాబు కమిషనర్‌కు ఫోన్ చేసి వెంటనే జగనన్న కాలనీ పేరును ఏర్పాటు చేయాలని కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ పేర్లు రాయించేందుకు అంగీకరించినట్లు దొరబాబు తెలిపారు.

జనహృదిలో జననేత వైఎస్సార్

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వంగా గీత

పిఠాపురం: తనదైన ముద్రతో ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సొంతం చేసుకున్న ఏకైక రాజకీయ నాయకుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎంపీ, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వంగా గీత అన్నారు. ఆమె ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్ జయంతిని నియోజకవర్గంలో మండలం గ్రామాలు, వార్డుల వారీగా స్థానిక నాయకు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మహానేత వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించి, స్వీట్లు పంచారు. ఇటీవల భర్తను కోల్పోయి ఆసరా లేని మహిళకు వంగా గీత కుట్టు మెషీన్ అందజేశారు. పట్టణ మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించారు. పిఠాపురం అగ్రహారంలో ముందుగా డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి, అనంతరం వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు గండేపల్లి బాబి, వర్ధినీడి సుజాత, తలిశెట్టి వెంకటేశ్వరరావు, ఉలవల భూషణం, పెదపాటి రాజేష్, దాసం వెంకటేష్, రావుల మాధవరావు, అడపా రఘు, వేణుం నారాయణరావు నియోజకవర్గ పట్టణం, మండలాల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్లు, జెడ్పీటీసీ సభ్యులు ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, వైస్ మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు నాయకులు కార్యకర్తలు, పార్టీలో వివిధ హోదాల నాయకులు పాల్గొన్నారు.

గొల్లప్రోలులో..

నగర పంచాయతీలో వైఎస్సార్ సీపీ నేతలు మొగలి అయ్యారావు, గండ్రేటి శ్రీరామచంద్రమూర్తి, మైనం రాజా, జ్యోతుల భీముడు, దాసం పూసలు తదితరుల ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం చేబ్రోలులో వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ వులవకాయల నాగలోవరాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు పుప్పాల బాబులు, సర్పంచ్ దొండపాటి లోవతల్లి, నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. మహానేత ఆశయ సాధనకు కృషి చేయాలని జెడ్పీటీసీ నాగలోవరాజు సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు తుమ్మలపల్లి ఈశ్వరరావు, ఇసరపు రామకృష్ణ, వార్డు సభ్యులు ఓరుగంటి ప్రసాద్, సోమరౌతు సూర్యనారాయణ, దేవర కృష్ణ, చల్లా విష్ణు, కర్రి రాంబాబు, కె.జ్యోతి, వులవకాయల రాంబాబు, మల్లిపూడి గంగాధర్, సూరిబాబు, ఓరుగంటి రవి, మంగం అర్జున్, నూజివీడు నాగేశ్వరావు, వులవల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో..

కొత్తపల్లి: పేదలు సైతం కార్పొరేట్ వైద్యం పొందేలా ఆరోగ్య శ్రీని ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలచిన నేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మాజీ ఎంపీ, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వంగా గీత అన్నారు. ఉప్పాడ బీచ్‌రోడ్డు సెంటర్‌లోని మహానేత వైఎస్సార్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పంచారు. గీత మాట్లాడుతూ ఉప్పాడ తీర ప్రాంతం, మత్స్యకారుల రక్షణకు వైఎస్సార్ హయాంలోనే జియోట్యూబు గోడను నిర్మించారన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కారే శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు, చెట్టుబత్తిన సురేష్‌కుమార్, వైఎస్సార్ సీపీ నేతలు రావు చిన్నారావు, జ్యోతుల బాబులు, వాకతిప్ప సర్పంచి పోలాని దొరబాబు, ఎంపీటీసీలు బర్రే రవి, మేరుగు ఎల్లాజీ, మాజీ సర్పంచ్ వడ్డి నాగమణి తదితరులు పాల్గొన్నారు. ఎండపల్లిలో ఆలపు సుధారాణి ఆధ్వర్యంలో, విశ్రాంత జడ్జి పార్థసారధి ఆధ్వర్యంలో మహానేతకు నివాళులు అర్పించారు. నాగులాపల్లిలో వైఎస్సార్ కాంస్య విగ్రహానికి వడిశెట్టి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచి వడిశెట్టి గౌరీరాజేశ్వరి, వడిశెట్టి రామకృష్ణారెడ్డి, చింతపల్లి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉప్పాడ బీచ్‌రోడ్డు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్‌చేస్తున్న వంగా గీత, నాయకులు



ఎండపల్లిలో వైఎస్సార్ సీపీ నేతల నివాళి



గొల్లప్రోలు మండలం చేబ్రోలులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పిఠాపురంలో మహిళకు కుట్టుమెషీన్ అందజేస్తున్న వంగా గీత, మహిళా నాయకులు

ఏలేరు కాలువపై అక్రమ కట్టడాలు

- చోద్యం చూస్తున్న అధికారులు
- కూటమి నేతల కనుసన్నుల్లో నిర్మాణాలు
- రైతులకు తప్పని తిప్పలు

పెద్దాపురం: నాలుగు నియోజకవర్గాల పరిధిలో రైతులకు నీరందించే ఏలేరు కాలువపై అక్రమ కట్టడాలు జోరందుకున్నాయి. ఏలేశ్వరం రిజర్వాయర్ నుంచి పెద్దాపురం మండలం దివిలి మీదుగా పిఠాపురం నియోజకవర్గ శివారు పొలాలకు నీరందాల్సి ఉండగా అది మొదలు పెద్దాపురం నియోజకవర్గంలో ఏలేరు కాలువపై పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు, నీటి చౌర్యం జరుగుతున్నా అధికార యంత్రాగం అటువైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదు. దీనంతటికీ కారణంగా ఆ అక్రమ కట్టడాలు అంతా కూటమి నేతల కనుసైగల్లో జరగడమేనని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఓ జన సైనికుడు అక్రమ కట్టడాలపై ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేస్తే మీరు మీరు తేల్చుకోండి అంటూ ఫోన్ పెట్టేయడంతో కార్యకర్త అవాక్కైనట్టు తెలుస్తోంది. అధికారులు, ఓ సామాజిక వర్గం కలిపి ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ బహిరంగంగానే ప్రకటన చేస్తూనే కనీసం ఆ నీటి చౌర్యం, అక్రమ కట్టడాల నిర్మాణాలపై అధికారులు చర్యలు చేపట్టడం లేదు. ఇదంతా ఒక ఎత్తైతే అదే ఏలేరు కాలువలో వ్యర్థాలను వేయడం వల్ల కాలువ పూడికు పోయి దిగువ ప్రాంతానికి పూర్తి స్థాయిలో నీరందడం లేదు. దీనిపై పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వర్మ గతంలో దివిలి సెంటర్‌కు వచ్చి కాలువను అనుకుని నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించారు. ప్రస్తుతం స్థానిక కూటమి నేతల యథావిధిగా అక్రమ కట్టడాలు జరుపుతున్నా పట్టించుకున్న నాథుడు కరువయ్యాడు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



దివిలిలో ఏలేరు కాలువపై అనధికారికంగా సాగుతున్న నిర్మాణం

రేపు జాబ్ మేళా

కాకినాడ సిటీ: జిల్లా ఉపాధి కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఇ.వసంతలక్ష్మి మంగళవారం తెలిపారు. ఈ జాబ్‌మేళాలో డెక్కన్ ఫిన్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, టీమ్‌లీజ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్‌బీఐ గ్రూప్, అపోలో ఫార్మసీ, పేటీయం, ఇన్ఫోసోర్స్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, భారత్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ లిమిటెడ్, గేలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో పని చేసేందుకు అర్హులైన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, డిప్లొమో తదితర వాటిల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అర్హులన్నారు. 18 ఏళ్ల నుంచి 40 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ ఉత్తీర్ణత ధ్రువపత్రాల జెరాక్స్ కాపీలతో కాకినాడ జిల్లా ఉపాధి కార్యాలయంలో ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చన్నారు.

ఏఎస్‌డీలో జాబ్‌డ్రైవ్

స్థానిక ఏఎస్‌డీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ధరిత్రి అడ్వైజరీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టెలి కాలర్ ఉద్యోగాల కోసం జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపల్ వి.అనంతలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డ్రైవ్ ఈ నెల 11న జేకేజీ ల్యాబ్‌లో జరుగుతుందన్నారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ ఉద్యోగానికి అర్హులన్నారు. ఎంపికైన అభ్యర్థులు కాకినాడలోని కార్యాలయంలో పని చేయాల్సి ఉంటుందన్నారు. నెలకు రూ.8 వేలు వేతనం అందిస్తారన్నారు.

పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి



కొరిపల్లిలో తాగునీటిని పరీక్షిస్తున్న డీపీఓ రవికుమార్

కరప: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించి, క్లోరినేషన్ చేసిన తర్వాతే తాగునీరు సరఫరా చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్ అన్నారు. మండల పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన కొరిపల్లి గ్రామంలో పర్యటించి, పారిశుధ్య పనుల నిర్వహణ, తాగునీటిని పరిశీలించి సిబ్బందికి సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బందికి తడి, పొడి చెత్త విడదీసి ఇవ్వాలన్నారు. అనంతరం తాగునీటిని డీపీఓ పరీక్షించారు. తర్వాత చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి సూచనలిచ్చారు. సర్పంచ్ పలివెల నాగేశ్వరరావు, ఎంపీడీఓ ఎం.అనుపమ, డిప్యూటీ ఎంపీడీఓ ఎస్‌వీ శ్రీనివాసరావు, గ్రామకార్యదర్శి పి.లక్ష్మీనారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎన్.రాజా తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలి

కాకినాడ సిటీ: డిమాండ్ల సాధన కోసం అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం సమ్మెలో పాల్గొంటున్నట్టు కాకినాడ బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ నాయకులు తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పర్మినెంట్ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, కస్టమర్లపై సర్వీసు చార్జీలు తగ్గించాలని, ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించరాదని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తదితర డిమాండ్లు చేశారు. మంగళవారం సాయంత్రం కాకినాడ మెయిన్‌రోడ్డులోని యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం వద్ద బ్యాంకు ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేసి నినాదాలు చేశారు. కో ఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి కె.ఆదినారాయణమూర్తి, శ్యాంకుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

కరప: పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వ కార్యాలయాలు, ఇంటి ఆవరణలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీఓ ఎం.అనుపమ పేర్కొన్నారు. మండలం గొర్రిపూడిలో మంగళవారం ఉపాధిహామీ ద్వారా నిర్వహించే ప్లాంటేషన్‌ను ఆమె ప్రారంభించారు. వనమహోత్సవంలో భాగంగా మండల పరిధిలోని ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఆమె తెలిపారు. సాగునీటి సంఘం అధ్యక్షుడు జోకా అప్పలరాజు, ఉపాధి పథకం జేఈ సంగీతలక్ష్మి, గ్రామ కార్యదర్శి వీరబాబు, టెక్నికల్ అసిస్టెంట్ కె.కనకదుర్గ, అనుకుల రాంబాబు, పుణ్యమంతుల అన్నవరం, గండి సూర్యచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పెనుగుదురులో పంచాయతీ కార్యదర్శి సీహెచ్ శ్రీకాంత్, పంచాయతీ, ఉపాధి పథకం సిబ్బంది, జేఏసీ నాయకులు బండారు మురళి, భోగిరెడ్డి కొండబాబు తదితరులతో కలసి మొక్కలు నాటారు.



గొర్రిపూడిలో స్థానికులతో కలసి మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ అనుపమ

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



మాదిగ పేటల్లో ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కాకినాడ సిటీ: నగరంలోని మాదిగ పేటల్లో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 60వ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జి సూరిపాక వాసుదేవరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా కో ఇన్‌చార్జి పసుపులేటి చినబాబుమాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు వల్లూరి సత్తిబాబు మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ కాకినాడ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల నవీన్‌మాదిగ పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించారు. యువత ఆధ్వర్యంలో జగన్నాథపురం బ్రిడ్జి నుంచి గోలీలపేట రామాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. మంద కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి 40 కిలోల కేక్‌ను కట్ చేసి పంచారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దోకుబుర్ర భద్రం, వల్లూరి రాజా, పువ్వల భాస్కరరావు, మిరియాల వీరబాబు, మోటుకూరి వరలక్ష్మి, ఏడిద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సీసాలతో మహిళ అరెస్టు

కాకినాడ రూరల్: మండలంలోని సూర్యారావుపేటలో ఎక్సైజ్ శాఖ అధికారులు మంగళవారం నిర్వహించిన దాడుల్లో మైలపల్లి మాయలు అనే మహిళను అరెస్టు చేసి ఆమె వద్ద ఉన్న ఐదు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఆమెపై కేసు నమోదు చేసినట్టు నార్త్ స్టేషన్ సీఐ రామ్మోహన్, ఎస్సై వరహాలు తెలిపారు.